RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 316 | పేజీలు : 7 | వెల: రూ : 2 | ఆదివారం , 7- ఏప్రిల్ 2024

# కాంగ్రెస్ 'జనజాతర' సభలో మేనిఫెస్టో ఆవిష్కరణ




వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణలో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి హాజరయ్యారు రాహుల్ గాంధీ. ఆయన వెంట కాంగ్రెస్ అగ్రనేతలు మున్షీ, కేసీ వేణుగోపాల్ ఉన్నారు. ఐదు గ్యారెంటీల పత్రం పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ మంత్రులు కూడా వేదికపై కూర్చున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మంచి జోష్ మీద కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికల్లోనూ తెలంగాణలో రెండంకెల స్థానాలను కైవసం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారానికి తుక్కుగూడ నుంచి నమరశంఖాన్ని వ్రారించింది. అందరి సమక్షంలో తుక్కుగూడ జనజాతర సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఆవిష్కరించారు రాహుల్ గాంధీ. తెలంగాణకు సంబంధించి మేనిఫెస్టోలో 23 అంశాలు పొందుపరిచారు. కొన్ని నెలల క్రితం తెలంగాణకు చేసిన వాగ్దానం ప్రకారం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. తెలంగాణలో హామీలు నెరవేర్చినట్లు దేశంలోనూ మాట నిలబెట్టుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు రూ.లక్ష జీతంతో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఐదు న్యాయసూత్రాలు భారతీయుల ఆత్మగా అభివర్ణించారు. తాము అధికారంలోకి వస్తే దేశంలోని యువతకు శిక్షణా కార్యక్రమాలు పెట్టబోతున్నామని వెల్లడించారు. ఏం చేయగలమో అదే మేనిఫెస్టోలో పెట్టామని వివరించారు. మోదీ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలు నిరుపేదలయ్యారని విమర్శించారు. తెలంగాణలో ఇప్పటి వరకు 30 వేల ఉద్యోగాలిచ్చామని.. మరో 50 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామన్నారు. పేదల ప్రతి ఇంటికి రూ.500కు గ్యాస్ సిలిండర్ వచ్చేలా చేశామన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటే తమ మేనిఫెస్టో అని చెప్పారు. నారీ న్యాయ్‌తో దేశ ముఖ చిత్రం మారబోతోందని తెలిపారు. ప్రతి మహిళ ఖాతాలోకి రూ.లక్ష నగదు జమ చేస్తామని హామీ ఇచ్చారు. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. దేశంలో నిత్యం 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. తాము అధికారంలోకి రాగానే రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని హామీల వర్షం కురిపించారు. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం రైతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పారు. దేశంలో 50 శాతం మంది వెనుకబడిన వర్గాలే ఉన్నాయన్నారు. బడుగుల జానాభా 50 శాతం ఉంటే ఆదాయం 5 శాతమే ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు కల్పిస్తామని చెప్పారు. గతంలో ఉన్న సీఎం ప్రభుత్వాన్ని ఎలా నడిపించారో మీ అందరికీ తెలుసన్నారు. వేల మంది ఫోన్లను కేసీఆర్ ట్యాప్ చేయించారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తన పని మొదలు పెట్టిందన్నారు. అందుకే నిజం మీ ముందుందని తెలిపారు.

# వాలంటీర్లకు సీఎం జగన్ గుడ్ న్యూస్..

### మళ్లీ గెలిచాక ఆ ఫైల్‌పైనే తొలి సంతకం

వాస్తవ తెలంగాణ న్యూస్ : పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా స్టే పాయింట్ దగ్గర సీఎం వైయస్ జగన్‌ని రాజీనామా చేసిన వాలంటీర్లు కలిశారు. వారితో అప్యాయంగా మాట్లాడిన జగన్.. అంతా రాజీనామా చేశారా? అని అడిగారు. మన ప్రభుత్వం రాగానే వాలంటీర్ల నియామకంపైనే తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు జగన్. బాగా పనిచేశారు కాబట్టే వాలంటీర్లు అంటే చంద్రబాబుకి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని చెప్పారు జగన్. మన ప్రభుత్వం రాగానే ఇప్పటివరకు ఇచ్చిన సేవా మిత్ర, సేవా వజ్ర, సేవా రత్నాలు స్టాండర్డ్ చేస్తానన్నారు సీఎం.కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో వాలంటీర్ల రాజీనామా కంటిన్యూ అవుతుంది. మూడురోజుల వ్యవధిలో ఇప్పటికే 159మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఎంపీడీఓ, వార్డు వాలంటీర్ల కమిషనర్ కి రాజీనామా పత్రాలు సమర్పించారు. ఇప్పటివరకూ పెనుగంచిప్రోలులో 100మంది, నందిగామ మండలం మాగల్లులో 27మంది, జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలో 5గురు, జగ్గయ్యపేట మండలంలో 6గురు రాజీనామా చేశారు. వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటానికే రాజీనామాలు చేశామని చెప్పారు. ప్రతిపక్షాలు తమపై విమర్శలు చేయడం నచ్చకే పదవినుంచి తప్పుకుంటున్నాని తెలిపారు. 1వ తారీఖు ఉదయం 5 గంటలకే పెన్షన్ దారులకు పింఛన్ అందిస్తుంటే ఆఆనందం తమకు నచ్చిందన్నారు.



# ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం.

**- పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు బాధ్యతగా పనిచేయాలి**
**- పోలింగ్ కు ముందు, పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలి**
**-జాగ్రత్తగా మాక్ పోలింగ్ నిర్వహించాలి**
**- ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్:**

నెల్లూరు, ఏప్రిల్ 6 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ముగిసే వరకు బాధ్యతాయుతంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నెల్లూరుసిటీ, రూరల్, కోవూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని సెక్టోరల్ అధికారులకు పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తిసాయిలో ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్ లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమని, అలాగే ఈవీఎంల మేనేజ్మెంట్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం అందజేసిన హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుంటే విధుల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. పివోలు, ఏపివోల శిక్షణా కార్యక్రమాలను సెక్టోరల్ అధికారులు తప్పక పర్యవేక్షించాలని, శిక్షణలో ఎన్నికల సిబ్బంది అందరూ ఈవీఎంలను నలుగురు చొప్పున తమ చేతులతో స్వయంగా వారే ఆపరేట్ చేసేలా సెక్టోరల్ అధికారులు చూడాలన్నారు. ట్రైనింగ్‌లో అన్ని రకాల ఫామ్స్‌ను ఎలా పూరించాలో పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్‌కు ముందు 3 గంటలు చాలా కీలకం మాక్‌పోల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి మే 13 పోలింగ్ రోజున మాక్‌పోల్ ప్రక్రియ పట్ల పివోలు, ఏపివోలు అప్రమత్తంగా ఉండాలని, ఈ ప్రక్రియను సెక్టోరల్ అధికారులు పూర్తిగా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్‌కు ముందురోజే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్నచోటే సిబ్బంది బస చేయాలని, తెల్లవారుజామున 4.30 గంటలకు నిద్రలేచి 5.30 గంటలకల్లా మాక్‌పోలింగ్ నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. ఈవీఎంలను ఆన్‌చేసి మాక్‌పోల్ నిర్వహించి స్లిప్ బయటకు తీసి బ్లాక్ కవర్‌లో పెట్టాలన్నారు. తరువాత క్లియర్ చేసి సున్నా చెక్ చేసి ఆఫ్ చేయాలన్నారు. పోలింగ్ నిర్వహించే ముందు ఆన్ చేసి మొత్తం ఓట్లు సున్నా వున్నాయో లేదో చెక్ చేసి సున్నా వుంటే పోలింగ్ ప్రారంభించాలన్నారు. పోలింగ్ ముందు 3 గంటలు చాలా కీలకమని, ఈ ప్రకియను విజయవంతంగా పూర్తిచేస్తే పోలింగ్ విజయవంతమైనట్లేనని చెప్పారు. పోలింగ్ ముగిసిన తరువాత చివరి ఓటు వేసిన తరువాత క్లోజ్ బటన్ నొక్కి పివో డెయిరీలో ట్కెమ్ నోట్ చేయాలన్నారు. సురక్షితంగా రిసెప్షన్ సెంటర్‌కు ఈవీఎంలను చేర్చే వరకు ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సెక్టోరల్ ఆఫీసర్లు పూర్తి పర్యవేక్షణ బాధ్యత కలిగి వుండాలన్నారు. క్యాల్కెన్లు, తాగునీరు, పోలింగ్ కేంద్రానికి రాకపోకల మార్గాలు, పోలింగ్ కేంద్రం సమాచారం తెలిపే బ్యానరు మొదల్కెన మౌలిక వసతులు సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 1200పైగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేస్తున్నామని, వెబ్‌కాస్టింగ్ కెమెరాలను పరిశీలించి, మొత్తం ప్రక్రియ కవర్ అయ్యేలా అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని, దీనిని పరిశీలించి సెక్టోరల్ అధికారులు సర్టిఫికెటు ఇవ్వాలన్నారు. మూడు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు ఫెసిలిటేట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహాయసహకారాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.మే 8లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అన్నారు. మే 8 నాటికి అన్ని ఓటరు స్లిప్పులను ప్రతి ఇంటికి అందించాలని, మిగిలిన స్లిప్పులను ఆర్వోకు అందించాలన్నారు.



మార్క్‌డ్ కాపీ, ఎఎస్‌డి (అబ్సెంటీస్, షిఫ్టెడ్, డెత్) జాబితాను తయారు చేసుకోవాలని సూచించారు. అన్నిరకాల సర్టిఫికెట్లను పక్కాగా తయారు చేసుకోవాలి అన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. ఏ చిన్న సమస్య ఏర్పడినా ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చూపాలన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ప్రిసైడిరగ్ ఆఫీసర్లు, సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అప్పగించే ఈవీఎంలు, స్టేషనరీ నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్ల వద్ద అందించే ప్రక్రియ వరకు సెక్టోరల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత అన్నారు. ఎన్నికల సిబ్బందికి తాజాగా అన్ని భోజన, అల్పాహార సౌకర్యాలను కల్పించాలని సూచించారు. పోలింగ్ అధికారులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మినరల్ వాటర్, బిస్కెట్ ప్యాకెట్లు, పేస్టు, బ్రష్ తో కూడిన కిట్ ను అందజేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సిబ్బందికి విధుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరుసిటీ, కోవూరు, సర్వేపల్లి, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, సేతు మాధవన్, చిన్నఓబులేసు, మలోల తదితరులు పాల్గొన్నారు.

# హైలైట్స్

## జమ్ముకశ్మీర్‌లో మళ్లీ భూకంపం..




### 24 గంటల్లో రెండుసార్లు కంపించిన భూమి..

జమ్ముకశ్మీర్‌లో మళ్లీ భూకంపం చోటుచేసుకుంది. గడిచిన 24 గంటల వ్యవధిలో అక్కడ భూకంపం సంభవించడం ఇది రెండోసారి. ఇవాళ (శనివారం) మధ్యాహ్నం 2.53 గంటల ప్రాంతంలో కిష్ట్వార్‌లో భూకంపం వచ్చింది. ఈ భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 3.8 గా నమోదైంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ఈ విషయాన్ని వెల్లడించింది. భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అంతకు ముందు శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో కూడా జమ్ముకశ్మీర్‌లో భూకంపం సంభవించింది. ఆ భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 3.2 గా నమోదైంది. అయితే 24 గంటల్లో రెండు భూకంపాలు సంభవించినా అదృష్టవశాత్తు వాటి తీవ్రత తక్కువగా ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టంగానీ, ఆస్తి నష్టంగానీ సంభవించలేదు.

## ఈసారి మరింత ఉడుకెత్తిస్తున్న వేసవి సీజన్



### తల్లడిల్లే 8 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి

వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన కురుస్తోంది. నడినెత్తిమీదెక్కి నాట్యమాడేస్తున్నాడు మండే సూరీడు. విపరీతమైన ఉక్కపోత, చెమటతో ఎండ వేడిమి తట్టుకోలేక విలవిల్లాడిపోతోంది జనసామాన్యం. అటు ఇంట్లోనూ ఉండలేం.. ఇటు బైటికీ రాలేం. కూలీనాలీ చేసుకోకపోతే బతుకుతెరువు లేని బడుగుజనం పరిస్థితైతే ఇంకా దుర్భరం.ఉదయం ఏడెనిమిది గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ%ా% తొమ్మిది గంటలకల్లా చుక్కలు చూపిస్తూ.. పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు సెగలు రేపుతున్నాడు భానుడు. మిట్టమధ్యాహ్నమైతే కుంపటి మంటలే. వారంపదిరోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయంటే భానుడి విశ్వరూపం ఏ రేంజ్‌లో ఉందో అర్థంచేసుకోవచ్చు.అనేక ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటుతోంది గరిష్ట ఉష్ణోగ్రత. టెంపరేచర్స్ పెరుగుడే తప్ప తగ్గడం ఉండదని, రాబోయే నాలుగు రోజుల్లో ఎండలు మరింత మండిపోతాయని, అత్యవసంమైతే తప్ప ఇల్లుదాటి బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేస్తోంది భారత వాతావరణ శాఖ. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనట. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయట.తెలంగాణలో ఎండలకు సంబంధించి 13 జిల్లాలకు రెండురోజుల పాటు ఆరంజ్ అలర్ట్ జారీ ఐంది. 26 జిల్లాల్లో సగటున 43 డిగ్రీలకు పైగా టెంపరేచర్లు నమోదయ్యాయి. అధిక ఉష్ణోగ్రతలతోపాటు తీవ్ర వడగాలులు వీస్తాయని హెచ్చరించింది ఐఎమ్‌డీ. ఏపీలో శనివారం ఏకంగా 388

## భారీ అగ్నిప్రమాదం తగులబడ్డ 150 స్క్రాప్ దుకాణాలు



మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పుణె సిటీలోని చించ్వాడ్ ప్రాంతంలోగల కుడల్‌వాడి ఏరియాలో ఏకంగా 150 స్క్రాప్ షాపులకు మంటలు అంటుకున్నాయి. దాంతో ఏరియా అంతటా పెద్దఎత్తు మంటలు చెలరేగాయి. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగకమ్మింది.దాంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. అర్థరాత్రి 1.30 గంటలకు ప్రమాదం జరుగగా తెల్లవారుజామున మంటలు అదుపులోకి వచ్చాయని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

## దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ పార్టీ: కార్పొరేటర్ కక్కిరేణి చైతన హరీష్





హబ్సిగూడ, ఏప్రిల్ 6 (వాస్తవ తెలంగాణ ): భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరిష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బిజెపి జెండా ఆవిష్కరణ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ బీజేపీ అని, దేశం లో 2 సీట్ల నుండి 303 సీట్ల తో ఎదిగి మూడోసారి ఘన విజయం సాధించనుందని అన్నారు. ఎలాంటి అవినీతి, అక్రమాలు లేని ఒకే ఒక పార్టీ బీజేపీ యేనన్నారు. దేశ అభివృద్ధి, ప్రగతి కొరకు మళ్ళీ ప్రజలు బీజేపీ అవకాశం ఇస్తారని ఎందరో త్యాగ జనుల పోరాట ఫలితం బీజేపీ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాస చారి ,బిజెపి సీనియర్ నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, వేములకొండ వెంకన్న గౌడ్, సంజయ్ పటేల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, ఏవిచారి, ముశిగంపల శివగౌడ్, సంగప్ప, పూజారి సోమయ్య, కోటమర్తి వెంకటేష్, పూల కృష్ణ వెంకటేశ్వర్లు, వెంకన్న, లక్ష్మి, రేణుక, సుధా అరుణ నారాయణదాసు, అంజయ్య పటేల్, లింగం, దుర్గేష్, మధు, లింగంచారి, సాయినాథ్, వెంకటయ్య, రవి, హరిబాబు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ డివిజన్ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం






**-పార్టీ జెండా ఎగరవేసిన ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

**రామంతపూర్, ఏప్రిల్ 6 ( వాస్తవ తెలంగాణ ):** భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామంతపూర్ డివిజన్ లో పోలింగ్ బూత్ 6 సెంటర్లలో గల బూత్ ల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, పార్టీ మద్దతు దారులు తో కలిసి రామంతపూర్ గంగపుత్ర సంఘం ఎదురుగా ఇందిరానగర్ లో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , ఇందిరానగర్ జెండా సర్కిల్ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు , కృష్ణ హోటల్ సర్కిల్ దగ్గర బిజెపి సీనియర్ నాయకులు, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బుర్ర రాజేశ్వర్ , బాలకృష్ణ నగర్ కమాన్ దగ్గర , బాలకృష్ణ నగర్ డెంటల్ హాస్పిటల్ దగ్గర బిజెపి సీనియర్ నాయకులు, సెన్సార్ బోర్డ్ మెంబర్ ముత్తినేని జగదీష్ , కామాక్షి పురం సర్కిల్ దగ్గర బిజెపి ఉప్పల్ అసెంబ్లీ మాజీ కౌన్సిలర్, బిజెపి సీనియర్ నాయకులు చింతోజు శ్రీనివాసాచారి ముఖ్య అతిథులుగా విచ్చేసి పార్టీ జెండాలు ఆవిష్కరించి తదుపరి టిఫిన్ బయటక్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాస్, బూత్ అధ్యక్షులు, పాలకులు, బూతు లెవల్ ఏజెంట్లు, పార్టీ మద్దతుదారులు, కుల సంఘాలు, కాలనీ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం




**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి**

**మల్లాపూర్, ఏప్రిల్ 6 ( వాస్తవ తెలంగాణ ):** మల్లాపూర్ డివిజన్ నోమా బస్టాప్ దగ్గర స్వర్గీయ ముస్కె సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థం ,దాతలు ముస్కె రాజమౌళి యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదన నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,నెమలీ రవి ,అల్లాడి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## "మేమంతా సిద్ధం" సభకు భారీగా తరలి వెళ్ళిన ఏఎస్పేట మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు





ఏ ఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) కావలిలో జరుగుతున్న మేమంతా సిద్ధం సభకు శనివారం ఏ ఎస్ పేట మండల %జీజూ% కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో 23 బస్సులలో మండల వైసీపీ నాయకులు అలాగే అనేక గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు

## జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రేగోటి శరత్ కుమార్

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా: దేశంలో బీజేపీ,రాష్ట్రంలో కాంగ్రెస్ వల్ల ప్రజలకు మోసం తప్ప వీళ్ళ అసత్య పథకాల వల్ల ప్రజలకు జరిగే మేలు ఏమీ లేదని,విద్యార్థుల రాజకీయ పార్టీ" జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రేగోటి శరత్ కుమార్ మాట్లాడటం జరిగింది. మోడీ 400 ఎంపీ లు ఇవ్వండి రాజ్యాంగం మారుస్తాను అంటాడు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకి ఉచిత హామీలు, అని మోసం చేయడం, ప్రజల ఆలోచనలని మార్చుడం, వాళ్ళను ప్రలోభాలకు గురి చేయటం ఒకరిని ఒకరు తిట్టుకోవడం,తప్ప దేశంలో, రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతుల ఆత్మ హత్యలు జరగకుండా ఎలా ఆపాలి, ఉపాధి అవకాశాలు ఎలా కల్పించాలని ఏ మాత్రం ఆలోచన లేదు. ఎంత సేపు మేము అధికారంలోకి రావాలి మాకు ఓటు వేయండి అంటూ ప్రజల్ని మాటల్తో మోసం చేయటం తప్ప ఈ మూడు పార్టీల వల్ల ప్రజలకు ఒరిగింది ఏమి లేదు. దయచేసి తెలంగాణ ప్రజల్ని ఈ సారి మార్పు కోసం "విద్యార్థుల రాజకీయ పార్టీ" అభ్యర్థులకు మద్దతుగా నిలిచి, మీ ఓటు బ్యాట్ గుర్తుకుఓటు వేసి పార్లమెంట్ కు పంపాలని రాష్ట్ర ప్రజల్ని కోరుతున్నజహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలు ఈ ఒక్క సారి ఆలోచించి "బ్యాట్ గుర్తుకు ఓటువేసి నన్ను మీ స్థానిక అభ్యర్థిని పార్లమెంట్ కు పంపాలని కోరుతున్నాను.



## ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





ఉప్పల్, ఏప్రిల్ 6 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం విశ్వప్రభ దేవి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కస్తూరి తిలకం, గురు బ్రహ్మ, గజానన, ఆంగికం భవనం, వినాయక కౌతం, కొలువైతివా , జతిస్వరం, కృష్ణం కలయసఖి, బ్రహ్మాంజలి, దశావతారం, రామాయణ శబ్దం, స్వర జతి మొదలైన అంశాలను కళాకారులూ విదిష, సాన్విక, యువిన, ప్రణవి, లక్ష్మి ప్రియా, వసుధ, సంజన, రుచిక, సహస్ర, మోక్ష, శ్రీహిత, వైష్ణవి, కృతి, నిత్య, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## చిలుకానగర్ చౌరస్తాలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**-చిలుకా నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో**

**చిలుకా నగర్, ఏప్రిల్ 6 ( వాస్తవ తెలంగాణ ):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలుకానగర్ చౌరస్తాలో బిజెపి కమలం పువ్వు జెండాను డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ అందరికి బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1980 లో స్థాపించిన బిజెపి పార్టీకి నేటికి 44 ఏళ్లయింది. ఈ నాలుగు దశాబ్దాల కాలంలో బిజెపి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందిని పార్టీకోసం ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేశారని మరెందరో తమ ప్రాణాలను సైతం అర్పించారని కేవలం రెండు సీట్లుతో ప్రారంభం అయినా బిజెపి ప్రయాణం ఇంత ఇంతయై వటుడు ఇంతై అనంటూ... నేడు 303 సీట్లుతో అధికారంలో ఉంది. అంతేకాకుండా 11 కోట్ల ప్రాథమిక సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ. జనసంఘ్ గా స్థాపితమై భారతీయ విలువలతో కూడిన ప్రజాస్వామ్య పరిరక్షణకు, భరతదేశ సమగ్రతకు అనునిత్యం శ్రమించి, సమున్నత అభివృద్ధియై లక్ష్యంగా, జాతీయ భావనే స్ఫూర్తిగా జనించిన భారతీయ జనతా పార్టీకి నేటికీ 44 ఏళ్ల శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మనఫలకం నుంచి మొలకెత్తిన జనసంఘ్ పండిట్ దీన్ దయాల్ మనస పుత్రికగా పరఢివిలి వాజపేయ్ నాయకత్వన భారతీ-య జనతా పార్టీగా కమల వికాసంమై వెలిగింది. అద్వానీ రథ చక్రాల సాక్షిగా రాజనాథ్ సింగ్ సారథ్యన కనీవినీ ఎరుగునీ రితిగా అధికారంలోకి వచ్చింది. తిరిగి అమిత్ షా అధ్యక్షతన రెండోసారి ఆఖండ విజయాన్ని సాధించింది. 2014 నుంచి 2024 నేటి వరకు మన భారత ప్రధానిగా భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ గారు భారత దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ.. అవినీతి రహిత పాలన అందిస్తూ.. కుటుంబ పాలనకు చరమ గీతం పాడి దేశ ప్రజల సంక్షేమమే సంకల్పంగా ప్రపంచంలో మన దేశాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కుతుందని ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ప్రధాని ఐదు శతాబ్దాల హిందవుల కల అయోధ్య రామదిరం సాకారం చేసిన వేళ అందుకు ప్రతి బిజెపి కార్యకర్త గర్వపడాలని గోనె శ్రీకాంత్ అన్నారు. రాబోయ్యే ఎన్నికల్లో మరోసారి నరేంద్ర మోడీ గారికి దేశ ప్రజలంతా మద్దతుఇచ్చి అధికారంలోకి తీసుకురావాలని అందుకు కార్యకర్తలు శ్రమించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, సీనియర్ నాయకులు గోనె అంజయ్య ముదిరాజ్, పలుగుల యాదగిరి,పాల్వంచ విఠల్, బొమ్మగోని దాస్ గౌడ్, శామీర్ పేట చంద్రయ్య, బోడ విద్యాసాగర్, పుప్పాల వేంకటేష్, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్, యువమోర్చ అధ్యక్షులు డప్పు దత్తసాయి, దళితమో-ర్చ అధ్యక్షులు దాసరి యాదగిరి, కిసాన్ మోర్చ అధ్యక్షులు కావాలి నర్సింహ్మ ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, ప్రభావతి, బిజైవైయం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రావు, పారుపాటి రాంరెడ్డి, బొమ్మ రమేష్, పోలోజు శ్రీనివాస్ చారి, ఆలె నరేందర్, రామకృష్ణ గౌడ్, సుదర్శన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, దర్గా కృష్ణ, తాటికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున నగర్ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం





**-డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో**

**చిలుకానగర్, ఏప్రిల్ 6( వాస్తవ తెలంగాణ ):** భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిలుకానగర్ మల్లికార్జున నగర్ బూత్ నంబర్ 394 లో ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ దేశం లో 2 సీట్ల నుండి 303 సీట్ల తో ఎదిగి మూడోసారి ఘన విజయం సాధించనుందని అన్నారు. ఎలాంటి అవినీతి, అక్రమలు లేని ఒకే ఒక పార్టీ బీజేపీ యేనన్నారు. దేశ అభివృద్ధి, ప్రగతి కొరకు మళ్ళీ ప్రజలు బీజేపీ అవకాశం ఇస్తారని ఎందరో త్యాగ జనుల పోరాట ఫలితం బీజేపీ పార్టీ అని అన్నారు. చిలుక నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ మాట్లాడుతూ దేశంలో మరోసారి మోడీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ ,పాల్వంచ విఠల్ , తిరుపతి సత్యనారాయణ ,ఆలె నరేంద్ర , దర్గ కృష్ణ , రాంచందర్ , మహిళా మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు వల్లపు లావణ్య ,ఏనుగుల నవీన్ ,కృష్ణ రెడ్డి , తాటికంటి కిరణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో తాటి ముంజలు తింటే ఆరోగ్యానికి మంచిది.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : ఎండాకాలం వచ్చిందంటే వేడి నుంచి ఉపశమనం కలిగించేందుకు తాటి ముంజలను అందుబాటులో ఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో ఇప్పటికే వేటి అమ్మకాలు అందుకున్నాయి ప్రజలు వీటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముంజల్లో ఐరన్ తాటి ముంజలు కాల్షియం, విటమిన్ ఏ, బీసీలతో పాటు జింక్, పొటాషియం, పా-స్వర్సులు అధికంగా ఉంటాయి కాబట్టి సంగారెడ్డి జిల్లాలో ఈ యొక్క తాటి ముంజలను మంచి బిజినెస్ గా మార్చుకొని అకోలా నాందేడ్ రోడ్డు వెంబడి వ్యాపారులు లాభాలు గడిస్తున్నారు. తాటి ముంజలు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు కూడా చెబుతున్నారు

## జనమంతా జాతరకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు




కూసుమంచి వాస్తవ తెలంగాణ: పాలేరు నుంచి వందలాదిగా తుక్కుగూడ తరలిన కాంగ్రెస్ శ్రేణులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, జనం భారీగా తరలి వెళ్లారు. నాలుగు మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు, ప్రజలు వందలాదిగా బస్సుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా జాతీయ మేనిఫెస్టో విడుదల కానుందని, ఇందిరమ్మ రాజ్యంలో దేశ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. గతంలో తుక్కుగూడ సభానంతరం నిరంకుశ బీఆర్ ఎస్ కు బీటలు వారాయని, ఇప్పుడు ఈ సభానంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతా జాగ్రత్తగా వెళ్లి... క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# మనమే గెలవాలి క్లీన్‌స్వీప్ చేయాలి

నెల్లూరు సిటీ పై ఫోకస్ పెంచండి.





**ముఖ్య నేతలకు సిఎం జగన్ దిశానిర్ధేశం**

నెల్లూరు, ఏప్రిల్ 6( వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): మే 13న జరగబోయే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాను క్లీన్ స్వీప్ చేయాలని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంటు స్థానాన్ని కూడా మనమే కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా వైసీపీ నేతలకు దిశానిర్ధేశం చేశారు. శనివారం కావలి నియోజకవర్గ పరిధిలోని ముసులూరు ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషల్ స్కూల్‌లో ఆయన జిల్లా నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు సిటీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించినట్లు సమాచారం. ఇటీవల వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్ళిన వేమిరెడ్డి పోటీ చేస్తున్న పార్లమెంటు నియోజకవర్గం పై అలాగే ప్రశాంతరెడ్డి, ఆనం, కోటంరెడ్డి పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల పై ఫోకస్ పెట్టాలని ఆయన నాయకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమాల పై ఆయన పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు 35 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్కరూ నిరంతరం ప్రజల్లో ఉంటూ మరింత వేగం చేయాలని ఆయన సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలను గెలుపొంది క్లీన్‌స్వీప్ చేయాలని జిల్లా నాయకులకు తెలిపారు. ప్రత్యేకించి పార్టీ మారిన, టిడిపి నుంచి ఎన్నికల బరిలో దిగిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను ఓడిరచడమే లక్ష్యంగా ఆ నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ఎన్నికల ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. జిల్లాలో జరిగే ఈ ఎన్నికల్లో వైసీపీ నేతలు మరో సారి తమ సత్తా చాటుకోవాలని ఆయన తెలిపారు. నేతలంతా రంగంలోకి దిగి ప్రత్యేక వ్యూహరచనతో ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. గడిచిన ఐదేళ్ళుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రెండో సారి అధికారంలోకి వస్తే రానున్న ఐదేళ్ళలో చేపట్టబోయే సరికొత్త కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఫ్యాను వేగం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. వాలంటీర్లకు హామీ స్వచ్ఛందంగా రాజీనామాలు చేసిన వాలంటీర్లు జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. మీకంతా నేను అండగా ఉంటాను. రాబోయేది మన ప్రభుత్వమే. టీడీపీ నాయకులు వాలంటీర్ల వ్యవస్థను విచ్ఛిన్నం చేసేందుకు కోర్టుకు పోయారని ఆయన అన్నారు. మీ భవిష్యత్‌కు నా గ్యారెంటీ అంటూ వాలంటీర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి అసెంబ్లీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో పాటు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# రాగవారిపాలెంలో మెడికల్ క్యాంపు

## మెడికల్ క్యాంపులో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు





వాస్తవ తెలంగాణ న్యూస్ చిట్టమూరు మండలం :చిట్టమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరురు పంచాయతీ రాఘవవారిపాలెంలో శనివారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మెడికల్ క్యాంపు లో భాగంగా బాలింతలకు గర్భిణీలకు ప్రత్యేకంగా పరీక్షలు చేసి వ్యాక్సిను ఇవ్వడం జరిగింది. ఆశ వర్కర్లు రాగవారిపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామంలో ఎవరెవరైతే బాలింతలు గర్భవతులు ఉన్నారో వాళ్ళ ఇంట్లోకి వెళ్లి పరీక్ష చేసుకోమని చెప్పి వాళ్లకు ప్రత్యేక పరీక్షలు చేసి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# అపర భగీరధుడు, స్నేహస్వభావి, మంచి మనిషి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు అక్కరపాక బాబు



వాస్తవ తెలంగాణ న్యూస్ నాళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ :రాష్ట్రం లో వైయసా-ర్ కాంగ్రెస్ పుట్టిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న సామంతమల్లాం పంచాయతీలో 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 300 ఓట్లు పైచిలుక వైఎస్ఆర్సిపి పార్టీకి పడేటట్లు చేసి పంచాయతీలో వైఎస్ఆర్సిపి జెండా ఎగిరేలా చేసిన వ్యక్తి అక్కరపాక బాబు. పార్టీ అధిష్టానం మేరకు 2022 లో జరిగిన సర్పంచ్ ఎలక్షన్లకు పంచాయతీ తరపున సర్పంచ్ గా పోటీ చేసి 25 ఓట్లు తేడాతో ఓడిపోయిన సరే గ్రామంలో ఎవ్వరికి ఎటువంటి సహాయం అయినా చేస్తూ అందర్నీ కలుపుకొని వెళ్లే వ్యక్తిత్వం కలిగిన మనిషి అక్కర పాక బాబు. సామంతమలాం పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి ఆ పంచాయతీలో ప్రత్యేక అధికారులు ఉన్నప్పుడు త్రాగునీటి సమస్యలు గానీ పంచాయతీలో ఎటువంటి సమస్యలు ఉన్న నేను ఉన్నాను అంటూ ముందుకొచ్చి సమస్యను తన సమస్య అనుకొని తీర్చే వ్యక్తిత్వం గల వ్యక్తి బాబు. ఎవరి మీద కోపతాపాలు చూపించకుండా ప్రతి ఒక్కరిని పలకరించుకుంటూ మంచితనానికి మారుపేరుగా ఉండే వ్యక్తి అక్కరపాక బాబు.షణ్ముఖ వెలుగు మీడియా ప్రతినిధి అక్కరపాక బాబుతో మాట్లాడగా రేపు జరగబోవు శాసనసభ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ను 2019లో వచ్చిన మెజార్టీ కంటే ఇంకా ఎక్కువ మెజార్టీ వస్తాయని తెలియజేశారు. సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో సామంత మల్లం పంచాయ-తీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్తానని ప్రతి ఒక్కరిని కలుపుకొని రాబోవు శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు పడేలా చేస్తానని తెలియజేశారు

# సంగారెడ్డి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలోని ఎర్రగుంటలో పేదలకు గుడిసెలు కూల్చివేయడానికి నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ధనవంతులు భూకబ్జాలు చేస్తే చూసి చూడనట్లు పోతారు కానీ పేదలకు ఇల్లు ఇవ్వమంటే ఆ ఇళ్లను కూల్ చేస్తారు అని జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడారు. పేదలకు ఇల్లు ఇచ్చి కట్టిస్తే జీవితాంతం మర్చిపోకుండా ఉంటారని. కార్యవర్గ సభ్యులు మాణిక్యం తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు ధర్నాలు సిపిఎం జిల్లా కార్యదర్శి మాణిక్ కార్యవర్గ సభ్యులు యాదగిరి పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొండేపాటి గంగ ప్రసాద్ 59వ పుట్టినరోజు వేడుకలు

## గంగాప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు రాజకీయ నేతలు





**వాస్తవ తెలంగాణన్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొండేపాటి గంగా ప్రసాద్ 59వ పుట్టినరోజు వేడుకలు తన స్వగృహంలో బాణాసంచ పేలుళ్లతో ఆరు మండలాల తెదేపా నాయకులు కార్యకర్తలు మధ్యన కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పలువురు రాజకీయ ప్రముఖులు గంగా ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా కొండేపాటి గంగా ప్రసాద్ కు వెంకటగిరి తెదేపా మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు గూడూరు తెదేపా శాసనసభఅభ్యర్థి పాశం సునీల్ కుమార్ సత్యవేడు తెదేపా శాసనసభ అభ్యర్థి కోనేటి ఆదిమూలం మరియు సూళ్లూరుపేట తెదేపా శాసనసభ అభ్యర్థి నెలవల విజయశ్రీ మరియు మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి జిల్లాలోని కొండెపాటి గంగ ప్రసాద్ అభిమానులు 6 మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని భారీ కేక్ కట్ చేసి కొండేపాటి గంగ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన అభిమానులు తెలిపారు.

# మేమంతా సిద్ధం సభకు తరలిన ఉదయగిరి నేతలు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :కావలిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగే మేమంతా సిద్ధం సభకు ఉదయగిరి ప్రాంత నేతలు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా నాయకులు వినయ్ రెడ్డి మండల అధ్యక్షులు గానుగ పంట ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు అందుకు నిదర్శన-మే ఈ సిద్ధం సభకు తరలి వెళ్లే జనాన్ని చూస్తే అర్థమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రామిరెడ్డి దస్తగిరి అహ్మద్ అశోక్ కుమార్ తిరుపతయ్య వినయ్ వెంగల్ రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సూళ్లూరుపేట మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సౌజన్య పై మెప్మా అధ్యక్షురాలు స్వప్న మరియు ఆర్పీలు మూకుమ్మడిగా దాడి



వాస్తవ తెలంగాణన్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : సూళ్లూరుపేట మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సౌజన్య పై మెప్మా అధ్యక్షురాలు స్వప్న మరియు ఆర్పీలు మూకుమ్మడిగా దాడి. బ్యాంకు వద్దకు మెప్మా అధ్యక్షురాలు వెళుతుందని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో సిటీ మిషన్ మేనేజర్ పై దాడికి దిగిన మెప్మా అధ్యక్షురాలు స్వప్న, ఆమె భర్త దయాకర్ మరియు స్వప్న అత్త.గత 15 రోజుల క్రితం మన్నారు పోలూరు లో ఓ గ్రూపులో ఆర్పి గ్రూప్ సభ్యులకు డబ్బులు ఇవ్వకపోవడంతో సమస్య వెలుగులోకి వచ్చిన వైనం. మెప్మా అధ్యక్షులు మరియు ఆర్ పేరు కలిసి గ్రూపు సభ్యుల వద్ద అధిక మొత్తంలో డబ్బులు కాజేస్తున్నట్లు సమాచారం. సిటీ మిషన్ మేనేజర్ కి విషయం తెలియడంతో అధ్యక్షురాల్ని బ్యాంకు వద్దకు వెళ్లొద్దని చెప్పినప్పటికీ నువ్వు ఎవరు చెప్పడానికి అని ఆర్పీలు అధ్యక్షులు దాడి చేసినట్లు వెల్లడించిన సిటీ మేనేజర్. నేడు సమావేశం జరుగుతుండగా ఒక ఆర్పి సిటీ మిషన్ మేనేజర్ ఫోన్ లాక్కోవడంతో మొదలైన వ్యవహారం. దీంతో మెప్మా అధ్యక్షురాలు అత్త సిటీ మిషన్ మేనేజర్ సౌజన్య పై దాడి చేయడంతో ఇద్దరు కలబడి కొట్టుకోవడంతో ఇరువురికి గాయాలు. ఇరువురు కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో విచారణ చేపడుతున్న ఎస్సై కోటా రహీం రెడ్డి. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# ఏఐసీసీ పరిశీలకుడు కు లిఖీతపూర్వక ఫిర్యాదు చేస్తున్న దుద్దుకూరి ఏ సి సి అబ్జర్వర్ కు దుద్దుకూరి ఫిర్యాదు



ఉదయగిరి ఏప్రిల్ 6 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకురి రమేష్ నాయుడు ఏఐసీసీ పరిశీలకులు శంకర్ కి శనివారం లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రతిపాదించినసోము అనిల్ కుమార్ రెడ్డి 25 లక్షలతో పార్టీ టికెట్ కొనుగోలు చేసే ప్రయత్నం చేసినట్లు ఫిర్యాదులో తెలియపరిచారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి సరిహద్దులు తెలియని సోము అనిల్ కుమార్ రెడ్డి పార్టీ అభ్యర్థిగా గెలుపు ఎలా సాధిస్తారని ఆయన ప్రశ్నించారు . తాను గతం నుంచి పార్టీ ఉనికిని కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అభిమానులను ఏకతాటిపై నడిపించుకుంటూ కష్టపడుతున్నానని తనకు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ అంతకంటే మెరుగైన అభ్యర్థికి ఇచ్చి పార్టీ ప్రతిష్టను కాపాడాలని అంతేకానీ నియోజకవర్గంలో ఎన్ని పంచాయతీలు ఉన్నాయో ఏ పంచాయతీలో ఎవరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూడా తెలియని వ్యక్తికి అభ్యర్థిత్వం ప్రతిపాదించటం ఆందోళనకర అంశమని ఆయన అన్నారు. పార్టీలో ఉన్న పెద్ద మనుషులను ప్రలోభ పెట్టి 25 లక్షల రూపాయల చెక్కు ఇచ్చి తన పేరును ప్రతిపాదన చేసే విధంగా మలుచుకున్నాడని ఇచ్చిన చెక్కు కూడా ఫేక్ అని తెలిసిందని ఇలాంటి వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో ఉంటే పార్టీ ప్రతిష్టకు అవమానకరం కాదా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారని బలమైన నాయకత్వం ఆర్థిక బలం కలిగిన వారు ఉన్నారని వారిలో ఎవరికిచ్చిన తనకు సంతోషమేనని పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని దుద్దుకురి రమేష్ నాయుడు ప్రకటించారు.

# బొజ్జ నరసయ్యకు కాకర్ల సురేష్ పరామర్శ



ఉదయగిరి ఏప్రిల్ 6 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు తమ్ముడు బొజ్జ నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఉదయగిరిలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉండగా ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ వైద్యశాల లోనికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. డాక్టర్ సలహాలు సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి కాంతారావు వెంకటేశ్వర్లు నరసింహులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సిద్ధం సభకు తరలిన జనం




ఉదయగిరి ఏప్రిల్ 6 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : కావలిలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సభకు ఉదయగిరి నుండి శనివారం ప్రత్యేక బస్సుల్లో జనం తరలి వెళ్లారు. ఉదయగిరి మండలం లోని 17పంచాయతీ లకు ప్రత్యేక బస్సులు కేటాయించారు. మండల కేంద్రం అయిన ఉదయగిరి కి నాలుగు బస్సులు కేటాయించారు. స్థానిక వై సి పి నాయకులు జన సమీకరణ చేసి ప్రతీ బస్సు కు సరిపడా జనం ఎక్కేలా చేశారు. మండల స్థాయి నాయకులతో ధీటుగా గ్రామ స్థాయి నాయకులు జన సమీకరణ లో పోటీ పడ్డారు. ప్రతీ బస్సుకు నీరు ఆహారం అందే విధంగా జాగ్రత్త లు తీసుకున్నారు. అత్యధిక ఎండలు ఉన్నప్పటికీ జనం లెక్కచేయకుండా సిద్ధం సభకు తరలి వెళ్ళటం విశేషం.

# ఉదయగిరి మండలంలో 43 సమస్మాత్మకంగా గ్రామాలలో బందోబస్తు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఎన్నికల్లో భాగంగా ఉదయగిరి నియోజకవర్గంలో 43 సమస్మాత్మంగా గ్రామాలను గుర్తించి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు నియోజకవర్గంలో 8 మండలాలలో 323 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు అత్యధికంగా కలిగిరిలో 53 కేంద్రాలు అత్యల్పంగా సీతారాంపురం లో 25 ఉన్నట్లు పేర్కొన్నారు

# రాష్ట్రంలో అంగన్వాడీల రిటైర్మెంట్ జియోను రద్దు చెయ్యాలి

**తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ డిమాండ్.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): గత ప్రభుత్వంలో అంగన్వాడీలకు ఎలాంటి వసతులు కల్పించలేకపోయినప్పటికీ మేము మా పనిని చేసుకుంటూ వెళ్ళిపోయాము గత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మేము ఈ జియోను వెంటనే రద్దు చేయాలని కూడా డిమాండ్ చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీలో టీచర్లకు రిటైర్మెంట్ జియోనువ్వు వెంటనే రద్దుచేసి అలాగే అంగన్వాడీలకు కావాల్సిన సదుపాయాలు కూడా అమలు చేయండి ప్రతి ఒక్కరికి అండగా నిలుసామని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పారు మా మా అంగన్వాడీల టీచర్ల కష్టాలను గత మాజీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఇలాంటి ప్రయోజనాలు లేకుండా పోయాయి ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే మా అంగన్వాడీల టీచర్స్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించండి మాకు కావాల్సిన సదుపాయాలను కల్పించి రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీల టీచర్లకు అండగా నిలవండి. దయచేసి అంగన్వాడీల టీచర్ల రిటైర్మెంట్ జియోను రద్దు చెయ్యాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్న అంగన్వాడీల టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్వరి.రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులు కూడా మాకు అండగా నిలవాలని తెలంగాణ అంగన్వాడీల టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి కోరారు... ఈ నేపథ్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కోరుట్ల పట్టణ కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ మరియు ప్రెస్ భవన్ కోరుట్ల జర్నలిస్టులు కూడా అంగన్వాడీ టీచర్స్ లకు అండగా నిలుస్తామని కూడా తెలియజేసిన జర్నలిస్టులు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్ట్ సమస్యలపై పోరాడుతూ అలాగే రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీలు టీచర్స్



హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని కూడా తెలియజేసిన తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ తెలియజేశారు. అంగన్వాడీ టీచర్స్ %ఌ%హెల్పర్స్ రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ పై వచ్చిన %+ూ% లో టీచర్స్ కు 1 లక్ష. ఆయాలకు 50, వేలు ఇస్తున్నట్లు ఆర్డర్ ను తెలంగాణా ప్రభుత్వం ఇవ్వటం దురదృష్టం కరం అని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ %ఌ% హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు. 40 ఏళ్ల పాటు తక్కువ వేతనం తో గొడ్డు చాకిరీ చేపించి వయసు మీదపడిన వృద్ధాప్యం లో అనారోగ్యం తో బాధ పడే సందర్భంగా లక్ష. యాబై వేలు ముష్టి వేసినట్లు ఇచ్చి చేతులు దులుపు కోవటం బాధ్యతా రాహిత్యం అని అన్నారు. తక్షణమే %+ూ% ను రద్దు చెయ్యాలి అని రిటైర్డ్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు. టీచర్ కు - 5 లక్షలు ఆయా కు ఇవ్వాలి అని పెన్షన్ ప్రతినెలా 5 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):జిల్లాలో445 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నా మని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. శనివారం సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1238 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కుఏర్పాట్లు చేశామన్నారు.జిల్లాలో ఎన్నికల సంధ్భంగా తనిఖీలు చేపట్టడానికి18 ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో చెక్ పోస్టుల్లో నగదు, మద్యం,డ్రగ్స్ అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు పాటించని 22 మంది వాలంటీర్లను తొలగించడం జరిగిందన్నారు.అలాగే 9 మంది వాలంటీర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మరో29మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం జరిగిందన్నారు. అలాగే 8మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎం.సి. సి కోడ్ ఉల్లంఘించిన నలుగురు ప్రభుత్వ




ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.మరో నలుగురు మీద కేసులు నమోదు చేయడం జరిగింది అన్నారు.ఒకరిని సస్పెండ్ చేశామన్నారు.జిల్లాలో సి విజిల్ యాప్ లో 275 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటన్నిటిని పరిష్కరించామన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, అదనపు ఎస్.పి ప్రసాదు,తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా: బిజెపి ఆవిర్భావ వేడుకల్లో రఘునందన్ రావు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి లో నిర్వహించిన బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు నరేంద్ర మోడీ సారథంలోని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు మూడోసారి కూడా కేంద్రంలో బిజెపితో సర్కార్ అని అన్నారు. నిరుపేదలకు బియ్యము కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు . పనికి ఆర పథకంలో కూడా బిజెపి ప్రభుత్వమే వారి యొక్క కూలీలను పెంచిందని తెలిపారు. అవును బాబా వేడుకల్లో ముఖ్య అతిథులుగా గోదావరి అంజిరెడ్డి జగన్ బిజెపి అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశం

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు**

జహీరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్:జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట



ఎమ్మెల్యే హరీష్ రావు , జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ . బీబీ పాటిల్ ను రెండు సార్లు ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధిని పట్టించుకోలేదు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు దొంగ హామీలు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింది. గ్రామ స్థాయి నాయకులు ఈ ఎన్నికలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహకంగా ఉపయోంగిచుకోవాలి. తెలంగాణ ఉద్యమకారుడిగా, రైతుబిడ్డగా మీ కష్టనష్టాలు తెలుసు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీ కుటుంబ సభ్యునిగా ఉంటా. పార్లమెంట్ లో మీ గొంతు వినిపిస్తానాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారు , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ , సి ఎస్ ఐ డి సి మాజీ చైర్మన్ తన్వీర్ , రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై , నరోత్తం ,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు జెడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్ లు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు,ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్మరియు గ్రామ కో ఆర్డినెటర్లు మండల పార్టీ( అనుబంధ సంఘాలు యువత, మహిళ, మైనారిటీ, ఎస్సి, ఎస్టీ కార్మిక, బీసీ, విద్యార్థి సోషల్ మీడియా) అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు తాజా మాజీ సర్పంచులు,తాజా మాజీ ఉప సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్లు మెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు వార్డు మెంబర్లు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# “కాషాయమే జెండా - దేశ శ్రేయస్సే ఎజెండా” అనే సంకల్పంతో ఉన్న ప్రతి కార్యకర్తకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు కందుల సంధ్యారాణి.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో బిజెపి జెండా ఎగురవేసిన బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మహోన్నతమైన ఆశయం కోసం భారతీయ జనతా పార్టీ పురుడు పోసుకున్న నాటి నుండి ఇప్పటివరకు కూడా పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా నిరంతరం జండా మోస్తూ బిజెపి అభివృద్ధికై ఎదుగుదలకై పార్టీకి కృషి చేస్తూ పార్టీకి సమిధల్లాగా పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు హృదయపూర్వకంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో 1984లో కేవలం రెండు సీట్లతో మొదలైన ప్రస్థానం ఇప్పుడు పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన పార్టీ బిజెపి. ఈరోజు దేశంలో అనేక మార్పులను తీసుకొచ్చిన ఘనత బిజెపి ది, నరేంద్ర మోడీ నాయకత్వానిది. పటిష్టమైన సిద్ధాంతం తో పాటు భారతదేశ అభివృద్ధి కోసం పాటుపడుతూ బీద బలహీన వర్గాలని కలుపుకుంటూ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని బీజేపీ పని చేస్తూ ఉన్నది. మారుమూల గ్రామాలలో కూడా బిజెపి విస్తరించింది అంత్యోదయం కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికి అట్టడుగు వర్గాలకు కూడా మోడీ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. భారతీయ జనతా పార్టీలో ఒక గొప్ప సంస్కృతి ఉన్నది. రూపాయి ఆశించకుండా నాయకుడు ఏదో ఇవ్వాలని తపించకుండా కార్యకర్తలే స్వయంగా ఇంటి నుండి టిఫిన్ బాక్సులు పట్టుకొని వచ్చి మరి ప్రచారాల్లో పాల్గొనే సంస్కృతి బిజెపిలో మాత్రమే కనిపిస్తుంది. 2024లో 400 సీట్ల పైచిలుకు గెలుస్తామని ప్రతి సర్వేలో తేలుతుంది. పార్టీ ఇంత ఎత్తున ఎదిగింది అంటే కారణం జెండాలు మోసిన ఎన్నో కోట్ల మంది కార్యకర్తలు ఉన్నారు కాబట్టే ఈ విజయాలు సొంతమయ్యాయి. కావున ప్రతి ఒక్క కార్యకర్తని కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకులకు, పార్టీ కలిగి ఉన్నది. కాషాయమే జెండా గా దేశ శ్రేయస్సే ఎజెండా గా అనుకునే ప్రతి కార్యకర్తకు మనస్పూర్తిగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను అని తెలియజేశారు. అనంతరం భూత్ కమిటి సబ్యులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ కార్యకర్తలు కోమల పురుషోత్తం, మంతెన రాజయ్య, బూర్ల లక్ష్మీనారాయణ, గోపాల్ రావు, ముప్పిడి సుధాకర్ గార్లని బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి జడ్పిటిసి శ్రీమతి కందుల సంధ్యారాణి గారు మరియు సీనియర్ నాయకులంతా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరుగు హన్మంత్ గౌడ్, బల్మూరి వనిత,గాండ్ల ధర్మపురి, సుల్వ లక్ష్మీనర్సయ్య, పెద్దపల్లి రవీందర్, కోమల మహేష్, క్యాతం వెంకటరమణ,మహావాది రామన్న,కొండపర్తి సంజీవ్, గోపాగోని నవీన్, మచ్చ విశ్వన్, తోట కుమారస్వామి, మిట్టపల్లి సతీష్, పైతరీ రాజు, మీసం హరీష్, బరుపటి నారాయణ,పద్మ,అపర్ణ, మహేందర్, ఆకాష్, రంజిత్, హర్షతదితరులు పాల్గొన్నారు.

# మెదక్ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

**- కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**
**- తుక్కుగూడ బహిరంగ సభకు పార్టీ శ్రేణులతో తరలి వెళ్లిన బొల్లారం నాయకులు, కార్యకర్తలు**

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు బొల్లారం మున్సిపాలిటీ నుంచి దాదాపు 1000 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపాలమ్మ, చంద్రయ్య గారు, స్థానిక నాయకులు పి.లక్ష్మరెడ్డి , సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,




కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజు, రాజ్ గోపాల్ , చక్రపాణి, దిననాథ్, వెంకటయ్య, నర్సింహరాజు , నరేందర్ , శ్రీకాంత్ రెడ్డి , శంకర్, లక్కన్ , ధర్మ రావు, రాములు, రవితేజ, వర్మ , శ్రీను, దిగంబర్, వెంకీ , శ్రీకాంత్ , బషీర్ , శైలేష్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బిజెపి పార్టీ నాయకులు సోమవారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శనివారం రోజు స్థానిక శివాజీ నగర్ పోలింగ్ బూత్ సెంటర్ లో బిజెపి నాయకులు సోమవారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం సందర్భంగా జెండాను వారి చేతుల మీదుగా ఎగరవేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో గెలవాలని పార్టీ కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్, ఎయిర్టెల్ సునీల్,సతీష్, శ్రావణ్, రాజేందర్, శిరీష, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టిఫిన్ బైటాక్ కార్యక్రమం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శనివారం రోజు ఎప్రిల్ 6 బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టిఫిన్ బైటాక్ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని బీజేపీ జనగామ మండలం 9వ డివిజన్ 29వ డివిజన్ జి,యం. కాలనీ లోని 79,80,83,84 పోలింగ్ బూత్ లలో టిఫిన్ బైటాక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి యస్.కుమార్ పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకుందని 1980లో ఆవిర్భావం జరిగిన తరువాత 1984లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండు సీట్లు గెలిచిందని ఆతరువాత అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రతి ఎన్నికల్లో పార్లమెంట్ స్థానాలు అత్యధికంగా గెలుస్తూ 1996లో అధికారంలోకి వచ్చి అటల్ బీహార్ వాజపేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు ఆతరువాత జరిగిన పరిణామాల వల్ల పదమూడు రోజులకే ప్రధానిగా వాజ్ పేయ్ రాజీనామా చేశారని కానీ 1998 లో మళ్ళీ వాజపేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు కానీ మళ్ళీ పదమూడు నెలలకే పార్లమెంట్ లో అవిశ్వాసం లో ఒక్క ఓటుతో ప్రభుత్వం కోల్పోవాల్సివచిందని మళ్ళీ 1999లో మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మూడవసారి వాజ్ పాయి ప్రధాని అయ్యారని పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపట్టారని గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి గ్రామంలో రోడ్లు వేయించారని పోక్రన్ లో అను పరీక్షలు నిర్వహించి దేశ రక్షణ కోసం కృషి చేశారని అన్నారు 2004 ప్రభుత్వం దిగి పోవాల్సి వచ్చిందని కానీ పది సంవత్సరాల తరువాత 2014, 2019 లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలిచి భారత



ప్రధానిగా నరేంద్రమోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో అనేక సంస్కరణలు చేపట్టారని 370 ఆర్టికల్ రద్దు,అయోధ్య రామాలయం నిర్మాణం చేపట్టారని ముస్లిం మహిళల కోసం త్రిబుల్ తాలక్ రద్దు చేసారని తెలిపారు గత పది సంవత్సరాల కాలంలో ఒక్క అవినీతి జరగలేదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నాలుగు వందల సీట్లు సాదించి మోదీ మూడవ సారి ప్రధాని అవుతారని యస్.కుమార్ తెలిపారు అనంతరం బీజేపీ సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,బీజేపీ జనగామ జోన్ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్ఠల్ నగర్ జోన్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్,రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్,నాయకులు తాటిపర్తి శ్రీధర్ రావు,గుండబోయిన భూమయ్య,పంగ రవి,కుమ్మరి మల్లేష్, రాదండి శ్రీనాథ్, ,కొమురవెల్లి విశ్వనాథ్,వడ్డేపల్లి సదానందం బూత్ అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# భారతదేశ గౌరవ పురస్కారం ప్రధానం

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ జెండర్ కమిటీ సభ్యురాలు, సామాజిక కార్యకర్త గొల్లగూడ శారద మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో భారతదేశ గౌరవ పురస్కారాన్ని శనివారం అందుకున్నారు. ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. అవార్డు అందుకోవడం పై శారద సంతోషం వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



# తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: తిరుమల వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరియు గూడెం మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు భారీగా తరలిన శంకర్పల్లి మండలం - మున్సిపల్ నాయకులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు భారీగా తరలిన శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు ఉదయం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఉదయం మోహన్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ జన జాతరకు శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ప్రకాష్ గుప్తా, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్ శ్వేతా పాండురంగ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎండీ ఎజాస్, పార్టీ సీనియర్ నాయకులు కాశెట్టి చంద్రమోహన్, మోహన్ రెడ్డి, శరత్ రెడ్డి, ప్రణీత్ కుమార్ చిన్న, రంపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు భారీ సంఖ్యలో మున్సిపల్ మరియు మండలం నుంచి తరలి వెళ్లారు.

## నంది కంది ఉన్నత పాఠశాల పీఎం శ్రీ ఎక్స్పోజర్ విజిట్ డి అంజయ్య మండల విద్యాధికారి




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: ఈరోజు సదాశివపేట మండలంలోని నంది కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా ఎక్స్పోజర్ విసిట్ కోసం హైదరాబాద్ కు వెళ్లారని మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. సదాశివపేట మండలంలో నంది కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ ఏకైక పాఠశాలను ఎంపిక చేసింది. సంగారెడ్డి జిల్లాలో 25 పాఠశాలలు ఎంపికైనవి. ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) తెలంగాణ రాష్ట్రంలో 543 పాఠశాలలు ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపికైనాయి. దేశవ్యాప్తంగా 14,500 పాఠశాల ఎంపికైనవి.పి ఎం సిరి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలలో అధునాతన మౌలిక సదుపాయాలు మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దడం, సొంత భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం, గ్రంథాలయాలు, సౌర విద్యుత్తు, కాయగూరల తోట, ప్లాస్టిక్ రహిత పాఠశాల తెరిచిద్దడం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజిటల్ ల్యాబ్, డిజిటల్గ్రంథాలయం, క్రీడల ప్రోత్సవము, నాణ్యమైన విద్య, ఇంటర్నెట్ సౌకర్యము, వృత్తివిద్య కోర్సులు నేర్పిస్తారు. పాఠశాల స్థాయిలోనే ఏదో ఒక రంగంలో ఉపాధి పొందేలా విద్యార్థులు తీర్చిదిద్దుతారు. విద్యార్థులు చూసి అనుభవం ద్వారా నేర్చుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఈరోజు హైదరాబాద్కు సందర్శించడం వాటిని గురించి తెలుసుకొని విద్యార్థులు వెళ్లడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కానోపాత్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం కోల్పోయింది: అందుకని రైతులు దీక్షలు చేస్తున్నారు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :తెలంగాణలో మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికార లోకి వచ్చి ందని బి ఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ ఎస్ నేతలు రైతులు దీక్షలు చేపట్టారు. సంగారెడ్డిలో చేపట్టిన దీక్షలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం కోల్పోయింది రాష్ట్రంలో మళ్లీ కరెంట్ కోతలు మొదలయ్యాయి మోటార్లు కాలిపోతున్నాయి. రైతులకు పుట్టెడు కష్టాలు వచ్చాయి రైతుల ఇచ్చిన ఈ హామీను నెరవేర్చలేదు అని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ఆయన గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ గెలవగానే 9 వ తారీకు రుణమాఫీ చేస్తానని మర్చిపోయారని ఆయన విమర్శించారు. గ్యాస్ ఇస్తామని ఎవరికీ ఇచ్చినది లేదు తప్పుడు వాగ్దానాలతో రైతులను మోసపుచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్కు రైతులే బుద్ధి చెబుతారని ఆయన విమర్శించారు. కెసిఆర్ పర్యటన కోసం వచ్చినందురిని కరీంనగర్కు నీళ్లు విడిచారని తెలిపారు అలాగే కేసిఆర్ తిరగడం తురుము చేస్తే వీళ్ళు వెళ్ళడం చురువు చేశారు మోడీ కేడి అనే సందర్భంలో గుంపు మేస్త్రి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని తెలిపారు. అందరూ రైతు కష్టాల గురించి ఆలోచిస్తే ఆయన క్రికెట్ గురించి ఆలోచించి క్రికెట్ స్టేడియంలో క్రికెట్ చూస్తున్నాడని రైతులను వదిలేసి రైతులందరూ విమర్శించారు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే కాబట్టి వడ్డీతో బదులు తీర్చుకుంటామని హెచ్చరించారు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ రూపు తగ్గిందని ఆయన విమర్శించారు. ఉన్న కరెంటుకు ఇవ్వ చేతగాక 10 హెచ్పీ



మోటర్లు బోర్లకు పెట్టాలని చెప్పడం ఆశ్చర్యకరమని ఆయన వివరించారు.సంగారెడ్డి ఎమ్మెల్యే చింత రావు గారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అన్నారు అదే రోజు జరుగుతుందని చెప్పారు 9 తారీకు అంటాడు వందరోజులు అంటాడు ఆ తర్వాత 150 రోజులు అంటాడు ఈ గుంపు మేస్త్రికి ఎన్ని రోజులు అయినా ఇస్తాము చేసే వాగ్దానాలు ప్రకటించిన వాగ్దానాలను ప్రజలకు కరెక్ట్ గా హామీలు అమలు చేయట్లేదని విమర్శించారు.. 200 మంది రైతులు చనిపోతే వాళ్ల పేర్లు పంపియండి అంటాడు గవర్నమెంట్ ఎందుకు ఉన్నది వాళ్ల పేర్లు గవర్నమెంట్ కు తెలవదా ఏ ఊర్లో చనిపోయిన రైతు వారికి తెలవరాన్ని ఆయన ఏదో చేశారు. సో ఇది తప్పిన ముఖ్యమంత్రి ఉంటే ఈ రైతు ఎక్కడ చనిపోతున్నారో కూడా తెలియకుండా ఉంటుందని ఆయన విమర్శించారు. రైతులకు అండగా కేసీఆర్ ఉంటాడు మీరు పార్లమెంట్ ఎలక్షన్లలో మన మెదక్ పార్లమెంట్ అభ్యర్థిని వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని రైతులకు అందరికీ సూచించారు.

## సంగారెడ్డి జిల్లా: బిజెపి ఆవిర్భావ వేడుకల్లో రఘునందన్ రావు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి



లో నిర్వహించిన బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు నరేంద్ర మోడీ సారథంలోని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు మూడోసారి కూడా కేంద్రంలో బిజెపితో సర్కార్ అని అన్నారు. నిరుపేదలకు బియ్యము కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు . పనికి ఆర పథకంలో కూడా బిజెపి ప్రభుత్వమే వారి యొక్క కూలీలను పెంచిందని తెలిపారు. అవును బాబా వేడుకల్లో ముఖ్య అతిథులుగా గోదావరి అంజిరెడ్డి జగన్ బిజెపి అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి 400 ఎంపీ సీట్లు గెలవడం ఖాయం శంకర్పల్లి మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ యాదవ్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ బిజెపి నాయకులు కేంద్ర మరియు రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు రామంతపురం వార్డులో శంకర్పల్లి చౌరస్తా లో బిజెపి జెండా ఆవిష్కరించారు. అనంతరం టిఫిన్ బైటెక్ లో పాల్గొన్నారు. శంకర్పల్లి బిజెపి మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ , దీన్ దయాల్ చూపిన బాటలో అటల్ బిహారీ వాజ్పేయి, అద్వానీ, బోధించిన మాటల్లో ప్రధానమంత్రి మోడీ, అమిత్ షా, నడ్డా నేతృత్వంలో బిజెపి 400 లోక్సభ సీట్లు గెలవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రాములు గౌడ్, సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, అని శెట్టి సురేష్, గుంతల రాంరెడ్డి, నారెగూడెం నరసింహారెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు లోకేష్, ప్రశాంత్, శ్రీను, ప్రధాన కార్యదర్శి మురంగపల్లె శ్రీకాంత్ రెడ్డి, ఎర్రోళ్ల రాజకుమార్, రామంతపురం బూత్ అధ్యక్షులు కొలంపు నిఖిల్ రెడ్డి,




పట్లోల ప్రశాంత్ రెడ్డి, కులంపు రాజేందర్రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండ్లగూడ శ్రీనివాస్, బక్కనోళ్ళ రమేష్, మనోహర్ మహేందర్ రమేష్ ప్రశాంత్, రమాకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతర బహిరంగసభ వెళ్లే బస్సు ర్యాలీని ప్రారంభించిన జిన్నారం ఎంపిపి రవీందర్ గౌడ్

**జిన్నారం మండలం నుండి భారీగా తరలినా కాంగ్రెస్ శేణులు**

పటాన్ చేరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం జిన్నారం మండలం వివిధ గ్రామల నుండి తుక్కుగూడలో ఈరోజు సాయంత్రం జరగనున్న జన జాతర భారీ బహిరంగ సభకు జిన్నారం మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ బస్సు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ బస్సు ర్యాలీని ఎంపిపి రవీందర్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొడకంచి గ్రామంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజారంజక మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ జెండా కింద ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ సర్పంచ్ శివరాజ్ ,మాజీ ఉపసర్పంచ్ రమేష్ ,రాజు గౌడ్, సత్యనారాయణ ,మహేందర్ రెడ్డి ,నర్సింగ్ రావు, భూమని



వెంకటేష్ , గంగు రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నర్సింలు



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్పల్లి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎల్లకొండ నర్సింలు ను శంకరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్ నియమించారు. నియామక పత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎల్లకొండ నర్సింలు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలను ప్రతాపరెడ్డి, శంకర్పల్లి మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ,నేషనల్ కౌన్సిల్ మాజీ మెంబర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్, శంకరపల్లి బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా,చేవెళ్ల అసెంబ్లీ కో కన్వీనర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతర బహిరంగసభ వెళ్లే బస్సు ర్యాలీని ప్రారంభించిన జిన్నారం ఎంపిపి రవీందర్ గౌడ్

**జిన్నారం మండలం నుండి భారీగా తరలినా కాంగ్రెస్ శేణులు**



పటాన్ చేరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం జిన్నారం మండలం వివిధ గ్రామల నుండి తుక్కుగూడలో ఈరోజు సాయంత్రం జరగనున్న జన జాతర భారీ బహిరంగ సభకు జిన్నారం మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ బస్సు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ బస్సు ర్యాలీని ఎంపిపి రవీందర్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొడకంచి గ్రామంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజారంజక మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ జెండా కింద ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ సర్పంచ్ శివరాజ్ ,మాజీ ఉపసర్పంచ్ రమేష్ ,రాజు గౌడ్, సత్యనారాయణ ,మహేందర్ రెడ్డి ,నర్సింగ్ రావు, భూమని వెంకటేష్ , గంగు రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమానిక్యం :వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి ఒలికేరి అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు త్రాగునీటి నివారణకు గ్రామాల్లో ఉన్న వనరుల ను వినియోగించుకోవాలని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులు పాల్గొన్నారు. వేసవిలో ఎండలకు ప్రతి ఊర్లో నీటి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ గారు తెలిపారు.

## చీరాల పట్టణ మందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం

బాపట్ల జిల్లా చీరాల టౌన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ఆంధ్ర రత్న రోడ్డు, కూరకాయల మార్కెట్, వద్ద అశేష జనవాహినితో వాణిజ్య వ్యాపారులకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాలను బీసీ డిక్లరేషన్ ను వివరిస్తూ తెలుగుదేశంనకు మద్దతు యివ్వవలసినదిగా అభ్యర్థిస్తూ ప్రచారం గావించారు. రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరావు, రాష్ట్ర వాణిజ్య



విభాగ ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, యువ గౌరీ అమర్నాథ్, బిజెపి ముప్వల వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, జనసేన వీర మహిళ కారంపూడి పద్మిని, కొంద్రు రత్నబాబు, భాగ్యలక్ష్మి, గుమ్మ వెంకటేష్, నరాల తిరుపతి రాయుడు, శ్రీరామ్ రమేష్, నర్రా తిరుపతయ్య, బుర్ల రోశయ్య, గుంటి మల్లికార్జున, కర్పూరపు సుబ్బలక్ష్మి, పఠాన్ ఆయుబ్ ఖాన్, పాకంలో సత్యం, గరికిన చిన్న పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొనటం జరిగింది.

## తుక్కుగూడ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బయలుదేరిన పటాన్ చెరు నియోజకవర్గ “కాంగ్రెస్ శేణులు”

**జన జాతర సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన: కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు తుక్కుగూడలో 10 లక్షల మందితో పెద్ద





ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్ నుండి తుక్కుగూడ భారీ బహిరంగ సభకు జన జాతర సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి, పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో పెద్ద సంఖ్యలో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు.



# తెలంగాణ ఉద్యమకారుడిగా రైతుబిడ్డగా మీ కష్టనష్టాలు తెలుసు

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి:జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు , జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జహీరాబాద్, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన తరువాతనే, ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు . శనివారం జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రజలను మోసగించిందన్నారు . ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన తర్వాతనే ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేశారు . రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పంటలపై 500 బోనస్, ఎకరాకు పదిహేను వేల రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కింద లక్ష రూపాయలు, తులం బంగారం, గృహిణులకు నెలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4000 పింఛన్, నిరుద్యోగులకు నెలకు 4000 భృతి వంటి పథకాలు అందుకుంటున్న వారు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈ పథకాలు రాని వారంతా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు . మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చనందున మహిళలు కాంగ్రెస్ నాయకులను చీపుర్లతో తరమాలన్నారు . బిజెపి, కాంగ్రెసులు దొందు దొందే అని ప్రజలను మోసగించడంలో వారికి మించిన పార్టీలు లేవన్నారు. బిజెపి దేశంలో పేదరికం, నిరుద్యోగం, చమురు ధరలు పెంచి ప్రజలనుఇబ్బందులకు గురిచేస్తుందన్నారు . కెసిఆర్ పాలం బాట పడితే కాంగ్రెస్ మంత్రులకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు . మంత్రులు కేసీఆర్ ను తిట్టినంతమాత్రాన కాంగ్రెస్ పాపాలు కడుక్కొని పోతాయా అని ఆయన ప్రశ్నించారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం, చనిపోయిన రైతులకు ఆర్థిక సహాయం, పంట పొలాలకు నీరు అంధించడం, రైతుల పంటలకు బోనస్ ఇవ్వాలని అడగడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని ఆయన హితవు పలికారు. రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని, టిఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నార నడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోమని మేనిఫెస్టోలో ప్రకటించారు . దానికి భిన్నంగా ఉత్తంకుమార్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి చేర్చుకుంటామని చెప్పడం చూస్తుంటే రేవంత్ రెడ్డి మేనిఫెస్టో, రాహుల్ గాంధీ మేనిఫెస్టోలు వేరవేరుగా ఉంటాయా అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దాకా ఆ పార్టీని నిద్రపోనియమని హరీష్ రావు హెచ్చరించారు. టిఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను పోలీసులు భయపెడితే సహించేది లేదన్నారు. ఐదేళ్ల తర్వాత తిరిగి తమ ప్రభుత్వం వస్తుందని, బెదిరించిన వారికి వడ్డీతో జవాబు చెప్తామన్నారు. మా ప్రాణాలు అడ్డం పెట్టయినా కార్యకర్తలను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,




మాజీ చైర్మన్ తన్వీర్ , రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై , నరోత్తం ,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు జెడ్పిటిసిలు, ఎంపిపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్ లు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు,ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్మరియు గ్రామ కో ఆర్డినెటర్లు మండల పార్టీ( అనుబంధ సంఘాలు యువత, మహిళ, మైనారిటీ, ఎస్సి, ఎస్టీ కార్మిక, బీసీ, విద్యార్థి సోషల్ మీడియా) అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు తాజా మాజీ సర్పంచులు,తాజా మాజీ ఉప సర్పంచులు, చైర్మన్లు మెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు వార్డు మెంబర్లు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.. పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ - బీబీ పాటిల్ ను రెండు సార్లు ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధిని పట్టించుకోలేదు.కాంగ్రెస్, బీజేపీ నాయకులు దొంగ హామీలు ఇస్తున్నారు- కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింద- గ్రామ స్థాయి నాయకులు ఈ ఎన్నికలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహకంగా ఉపయోంగిచుకోవాలి.- తెలంగాణ ఉద్యమకారుడిగా, రైతుబిడ్డగా మీ కష్టనష్టాలు తెలుసు.కారు గుర్తుకు ఓటు వేసి ్ గెలిపిస్తే మీ కుటుంబ సభ్యునిగా ఉంటా పార్లమెంట్ లో మీ గొంతు కారువినిపిస్తానాని ఆయన అన్నారు .. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ , మాజీ చైర్మన్ తన్వీర్ , రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై , నరోత్తం ,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు జెడ్పిటిసిలు, ఎంపిపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్ లు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు,ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్మరియు గ్రామ కో ఆర్డినెటర్లు మండల పార్టీ( అనుబంధ సంఘాలు యువత, మహిళ, మైనారిటీ, ఎస్సి, ఎస్టీ కార్మిక, బీసీ, విద్యార్థి సోషల్ మీడియా) అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు తాజా మాజీ సర్పంచులు,తాజా మాజీ ఉప సర్పంచులు, చైర్మన్లు మెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు వార్డు మెంబర్లు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# చీరాల నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం




బాపట్ల జిల్లా చీరాల టౌన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల నియోజకవరం నందు అంగరంగ వైభవంగా బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ కి ఘన స్వాగతం పలికిన చీరాల నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య బాపట్ల తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తేనెటీ కృష్ణ ప్రసాద్ సభకు మాట్లాడుతూ... నమస్కారం ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉంది చీరాల ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ కూటమి మిత్రులందరికీ సభాధ్యక్షుల వారు మద్దులూరి మాలకొండయ్య మిత్రులారా అర్థం చేసుకోండి ఆయన విశాఖపట్నంలో చాలా చక్కగా సెటిల్ అయ్యారు చాలా పనులు చేసి చూపించారు ఆయన అతనికి చీరాల పిలుపు పిలుస్తూనే ఉండింది నేను చీరాలన్నీ మర్చిపోను నేను చీరాల ప్రజలతోనే ఉంటాను అని ఆయన మళ్లీ ఇక్కడికి వచ్చి మీ మధ్యలోకి వచ్చి మీ అభ్యర్థిగా మీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ కొడుకు వచ్చి మీతో ప్రార్థన చేస్తూ నన్ను గెలిపియండి నేనేం చేస్తాను చూడండి మీకోసం సంక్షేమం చేస్తానని ఆయన మీకు నాకు ఏమాత్రం అనుమానం లేదు నా మనసులో నేను ఈ ప్రాంతానికి ఇంతకుముందే వచ్చాను చీరాల నియోజకవర్గంలో ప్రచారం కూడా చేశాను తిరిగాను ఎంత అభిమానం అంటే ప్రజల్లో అతనికి ఎంత ప్రేమ అంటే నిజంగా నాకు చాలా సంతోషం ఆరోజు నాకు ఎటువంటి అనుమానం లేదు తప్పకుండా ప్రజలు అతన్ని ఎమ్మెల్యే గానే చూడాలనుకుంటున్నారు అయితే మిత్రులారా ప్రజలు ఎమ్మెల్యేగా చూడాలని అనుకుంటున్నాను ఆ మెజారిటీ ఎంతనో చూద్దాం... అది పదివేల 20000,30000 వేల చూద్దాం మెజారిటీ ఏంటో ప్రజలు అనుకున్న మనసులు అనుకున్న మెజారిటీతోనే గెలిస్తే మరి మీరు ఎందుకు నేనెందుకు దానికి కొంచెం ఆడ్ చేయాలి కదా మన వల్ల ఆ మెజారిటీ పెరగాల తగ్గాలా సభాధ్యక్షులు వారు నాకు ఈ అవకాశం ఇచ్చారు చాలా చాలా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను పెద్దలు పాలేటి రామారావు గారు చానా విషయాలు చెప్పారు చాలా చాలా నేర్చుకున్నాను ఆయన మాటలు ప్రతి దాంట్లో చాలా అంశాలు ఉన్నాయి చాలా చేసే అవసరం ఉంది ఏది నేను వదిలిపెట్టను ప్రతి దాన్ని నేను అడ్రస్ చేస్తాను గెలిచినా గెలవకపోయినా ఇవన్నీ మనం చేయించుకుందాం ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పాలేటి రామారావు మరియు రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు మరియు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జీళ్ళచెరువు లో చలివేంద్రంను ఏర్పాటు చేసిన అంజన్న





**ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న. వేసవికాలం దాహం తీర్చే కార్యక్రమం చేసిన పెంద్ర అంజయ్య ను అభినందించిన గ్రామస్థులు.**

కూసుమంచి: రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో "పెంద్ర గోపాల్" చేయూత ట్రస్ట్ సౌజన్యంతో సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న ప్రారంభించారు.. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రోజురోజుకు మండుతున్న ఎండలకు ప్రజల అవసరాలను గుర్తించి, ప్రజల కోసం వేసవికాలం దాహం తీర్చే కార్యక్రమం చేసిన పెంద్ర అంజయ్య ను అభినందిస్తున్నట్లు తెలిపారు. పెంద్ర అంజయ్య గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని, గ్రామస్థులనుంచి అభినందనలు పొందుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, పార్టీ నాయకులు కూడా ప్రజల్లోకి వెళ్ళాలని, ప్రజల అవసరాలను గుర్తించి పని చేయాలని తద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో హాజరైనా కత్తి శ్యామ్, మొక్క రాము, అంబాల లక్ష్మీనారాయణ, ముద్రబోయిన సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు దంతాల శ్రీనివాస్, గోపగాని వీరబాబు, అంబాల రామనాథం, మాజీ వార్డు సభ్యుడు ఐతగాని రంగయ్య, బాలబోయిన శ్రీనివాస్, తమ్మరబోయిన లక్ష్మయ్య, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బెజవాడ శ్రీకాంత్, గోపగాని మంత్రేశం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా ప్రసాద్, ఐతగాని నర్సింహారావు, వల్లెపు గోపాల్, పెంద్ర ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, పెంద్ర వెంకన్న, ఉపేందర్, గణేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, రిక్కి బక్కయ్య, గురువులు తదితరులు హాజరయ్యారు.

# లింగ నిర్ధారణ చేస్తున్న హాస్పిటలపై కఠిన చర్యలు తీసుకోవాలి




ఖమ్మం వాస్తవ తెలంగాణ: భృణ హత్యలు, లింగ నిర్ధారణ చేస్తున్న హాస్పిటల్స్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి పి ఓ డబ్ల్యు,పి వై ఎల్సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్. కడుపులో ఆడపిల్ల అవగానే భృణ హత్యలు జరుగుతున్నాయని, దంపతుల బలహీనతని ఆసరాగా చేసుకొని లింగ నిర్ధారణ చేయడం జరుగుతుందని కొందరు డాక్టర్లు కూడా ఆందోళన వ్యక్తపరిచారని, నేడు ఖమ్మం నగరంలో భృణహత్యలు జరుగుతున్నాయని, ఆడపిల్ల మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందని ఆడపిల్ల అనగానే అబార్షన్ చేసి 50 వేల నుండి లక్ష రూపాయలు దాకా తీసుకుంటూ దోపిడీ చేస్తున్నారని వక్తలు విమర్శించారు. ఆడపిల్ల అయితే చదివించాలనీ,సమాజానికిఉపయోగపడాలని, కానీ, ఆడపిల్ల అంటేనే కష్టంగా ఉన్న పరిస్థితియనీ, ఖమ్మంలో ఈ మధ్యకాలంలో కొన్ని హాస్పిటల్స్ ను సీజ్ చేశారని అయినప్పటికీ మళ్లీ కొద్ది రోజులకే హాస్పటల్స్ ను నడుపుతున్న పరిస్థితి ఉందనివారు ఆవేదన వ్యక్తం చేశారు. కడుపులో మగపిల్లాడు అయినప్పటికీ ఆడపిల్ల అని చెప్పి అబార్షన్ చేస్తున్న పరిస్థితిని వీడు చూస్తున్నానని ఆడ మగ నిష్పత్తిలో కూడా ఆడపిల్లల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలో 20 సంవత్సరాల నుండి భృణ హత్యలు చేస్తూ,లింగ నిర్ధారణలు నిర్వహిస్తూ వైద్య వ్యాపారానికి తెరదించారని, ఆనాటి నుండి ఈనాటి వరకు అదే పరిస్థితి కొనసాగుతుందని, భృన హత్యలు,లింగ నిర్ధారణలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని వారు ఆవేదన చెందారు. లింగ నిర్ధారణ పై హాస్పిటల్స్ దోపిడీ నిరంతరంగా కొనసాగుతూ ఉందని, దానికి లోపాలు చాలానే ఉన్నాయని,ప్రభుత్వం యంత్రాంగం పక్కద్బ%శీ%దిగా పనిచేయాలని ఆడపిల్లలను చంపడం అనేది ఒక రుగ్మత అని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రజలలో చైతన్యం పర్చే కార్యక్రమాలు జరగాలని, శిశు మరణాలు ఏ వర్గంలో ఎక్కువగా ఉన్నాయో అక్కడ చైతన్య పెంచాలని ఒక ఉద్యమం లాగా మహిళా సంఘాలు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సోషల్ అవేర్నెస్ కార్యక్రమాల ద్వారా పల్లెల్లో చేతను తీసుకురావచ్చు అని వారు అభిప్రాయపడ్డా రు. గర్భస్థ ఆడ శిష్యుల అర్చక వ్యతిరేకంగా మాస్ క్యాంపెయిన్ చేయాలని ఆడపిల్ల అనగానే చులకన భావం పోయే విధంగా ఉద్యమాలు చేయాలని వారు అభిప్రాయ పడ్డారు. ప్రకృతి నియమాల ప్రకారం వెయ్యి మంది పురుషులకు 550 మంది స్త్రీలు ఉండాలనీ, కానీ దానికి భిన్నంగా స్త్రీల సంఖ్య గణనీయంగా తగ్గిందని, స్త్రీ పురుషుల సమాత్వంపై వివక్షత కొనసాగుతుందని ఉమ్మడి పోరాటాలు నిరసనలు ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అమ్మవారి అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను ఇంతటితో ఆపకుండా ముందుకు తీసుకొని పోయి ప్రభుత్వాలను కదిలించాలని వారు అభిప్రాయపడ్డారు. భృణ హత్యలలో ఆడ శిశువుని చంపుతన్నా చట్టాలు కూడా నిర్వీర్యం అవుతున్నాయని, చట్ట సవరణలు జరుగుతున్న వారిపై శిక్ష పడిన పరిస్థితి ఉందని, నేనున్న చట్టాలన్నీ నేరస్తులకు చుట్టాలు అయినాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మూలన చేయుటకు ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని, ప్రభుత్వాలు కూడా కొత్త చట్టాలను భృణ హత్య లకు, లింగ నిర్ధారణకు పాల్పడ్డ హాస్పిటల్స్ ల్యాబ్ల నిర్వాహకుల పై కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలుగా డాక్టర్ వై రవీంద్రనాథ్, విద్యావేత్త పి రవి మారుతి, స్పర్శ అధ్యయన కేంద్రం బాధ్యులు కాకి భాస్కర్, ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యూ )రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏ ఐ పి కె ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల చంద్రశేఖర్, పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి )జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష గ్రామీణ వైద్యుల సహాయక సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల నాగేశ్వరరావు, లెక్చరర్ ఆర్ కీర్తితదితరులు ప్రసంగించారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ, జిల్లా అధ్యక్షురాలు జి లలిత, జిల్లా సహాయ కార్యదర్శి పి శోభ, జిల్లా నాయకురాలు జి సరోజినీ, శీలం పూ లమ్మ, బందెల లలిత, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ :లిరామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామానికి చెందిన గంగాపురం మల్లేశం గౌడ్ డ్రైవర్ గా హైదరాబాదులో జీవనం కొనసాగిస్తున్నాడు. ఫిబ్రవరి 12 తేదీ, 2023 నాడు వృత్తిలో భాగంగా కార్ డ్రైవింగ్ వెళ్లగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లెఫ్ట్ హ్యాండ్ లెఫ్ట్ లెగ్ పడిపోయాయి. దాదాపు ఐసీయూ లో 30 రోజులు ఉన్నారు. నాలుగు నెలలు బెడ్ మీద ఉన్నారు , వారి ఇద్దరు పిల్లల చదువుల ఖర్చులు, వారి మెడికల్ ఖర్చులు రోజువారీ కూలి చేస్తూ వారి సతీమణి గంగాపురం రాధ ఇంటిని పోషిస్తున్నది, వారి విషయం తెలుసుకున్న కన్న ప్రతినిధులు, వెంటనే విషయాన్ని , అమెరికా లో ఉన్న కన్నసంస్థ బోర్డుమెంబర్స్ కి తెలియజేయగా, వెంటనే ₹20000/- ఇరవై వేల రుపాయలు హాస్పిటల్ ఖర్చులకు, వారి పిల్లల చదువులకు పంపించడం జరిగినది.కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా పంపించిన రూ.20వేల ఆర్థికసాయాన్నికన్న స్థానిక వాలంటీర్లు అంతటి స్వామి, నాతి కాటమయ్య, నాతి స్వామి, నాతి పాండు, మల్లమ్ మహేష్, నాతి రామకృష్ణ, చంద్రశేఖర్ , రాఘవేంద్ర అందజేశారు. వారూ




మాట్లాడుతూ కన్న చేస్తున్న సేవలను అభినందిస్తూ, గంగాపురం మల్లేష్ కుటుంబానికి పరామర్శిస్తూ, ఆ భగవంతుడు వారి కుటుంబానికి శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడిగా రైతుబిడ్డగా మీ కష్టనష్టాలు తెలుసు

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి:జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు , జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ - బీబీ పాటిల్ ను రెండు సార్లు ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధిని పట్టించుకోలేదు.కాంగ్రెస్, బీజేపీ నాయకులు దొంగ హామీలు ఇస్తున్నారు- కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింద- గ్రామ స్థాయి నాయకులు ఈ ఎన్నికలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహకంగా ఉపయోంగిచుకోవాలి.- తెలంగాణ ఉద్యమకారుడిగా, రైతుబిడ్డగా మీ కష్టనష్టాలు తెలుసు.కారు గుర్తుకు ఓటు వేసి ్ గెలిపిస్తే మీ కుటుంబ సభ్యునిగా ఉంటా పార్లమెంట్ లో మీ గొంతు కారువినిపిస్తానాని ఆయన అన్నారు .. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ , మాజీ చైర్మన్ తన్వీర్ , రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై , నరోత్తం ,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు జెడ్పిటిసిలు, ఎంపిపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్ లు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు,ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్మరియు గ్రామ కో ఆర్డినెటర్లు మండల పార్టీ( అనుబంధ




సంఘాలు యువత, మహిళ, మైనారిటీ, ఎస్సి, ఎస్టీ కార్మిక, బీసీ, విద్యార్థి సోషల్ మీడియా) అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు తాజా మాజీ సర్పంచులు,తాజా మాజీ ఉప సర్పంచులు, చైర్మన్లు మెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు వార్డు మెంబర్లు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# బి.టి రణదివే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి. కల్లూరి మల్లేశం

రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ :లికార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే బి.టి రణదివేకు ఘన నివాళి అని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. భారత కార్మిక ఉద్యమ నేత బి.టి రణదీవె 34 వ వర్ధంతి సందర్బంగా



రామన్నపేటలో సిఐటియు ఆద్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ బి.టి రణదివే దేశ వామపక్ష ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి కార్మికోద్యమ సారధి సిఐటియు వ్యవస్థాపక సభ్యులుగా ఉంటే అనేక కార్మిక పోరాటాలకు,వేతన చట్టాలకు సారధ్యం వహించారన్నారు. శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని,యాజమాన్య దోపిడీ అరికట్టాలని కార్మికులను కూడగట్టి ఉద్యమించాడన్నారు. చివరి దాకా పీడిత ప్రజల గొంతుకై నిలిచాడన్నారు. అనేక ఉద్యమాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ నూతన లేబర్ కోడ్ ను ఆచరణలోకి తెచ్చి సంఘటితంగా పోరాడకుండా కుట్రపన్నుతుందన్నారు. దేశ రాజకీయాలను పెట్టుబడిదారులు శాసిస్తూ పాలకులను తమ గుప్పిట్లో పెట్టుకుంటున్నారన్నారు. అవినీతిపరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. బి.టి రణదివే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు,జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,మండల నాయకులు వంగాల మారయ్య,నకిరెకంటి రాము,తరిగొప్పుల వెంకట్ రెడ్డి,పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బయలుదేరిన పటాన్ చెరు నియోజకవర్గ "కాంగ్రెస్ శేణులు"

**జన జాతర సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన: కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు తుక్కుగూడలో 10 లక్షల మందితో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్ నుండి తుక్కుగూడ భారీ బహిరంగ సభకు జన జాతర సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి, పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో పెద్ద సంఖ్యలో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు.



# జగనన్న ను ముఖ్యమంత్రి గా, మురళీధర్ అన్న ను ఎమ్మెల్యే గా చేసుకుందాం..



మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్..

గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు: పట్టణంలోని సనత్ నగర్ వైసీపీ కార్యాలయం నందు జరిగిన మైనారిటీ సమావేశంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మాగ్దూం మాట్లాడుతూ టీడీపీ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ముఖ్యంగా మైనారిటీలు టీడీపీ ను వ్యతిరేకిస్తున్నారని అన్నారు కేవలం అధికారం కోసం అధికారమే పరమావధిగా చంద్రబాబు మతోన్మాద శక్తులతో పొత్తు పెట్టుకొని మైనారిటీల ఓట్లు అడుగుతుంటే మైనారిటీల కు మేలు చేస్తాను అంటుంటే ప్రజలు నవ్వుతున్నారని అన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజీజ్ ఖాన్, అల్తాఫ్ లు మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు మేలు చేసింది ఏమీ లేదని పైగా ఇప్పుడు బీజేపీతో పొత్తు పెట్టుకొని తమ నిజస్వరూపాన్ని బయట పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్, అజీజ్ ఖాన్, బాబు, జలీల్,హాషిమ్, బిక్కు సాహెబ్, సుబహాన్, అల్తాఫ్, దస్తగిరి,మసీదు వీధి బాబు తదితరులు పాల్గొన్నారు.

# చీరాల పట్టణ మందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం

బాపట్ల జిల్లా చీరాల టౌన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ఆంధ్ర రత్న రోడ్డు, కూరకాయల మార్కెట్, వద్ద అశేష జనవాహినితో వాణిజ్య వ్యాపారులకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాలను బీసీ డిక్లరేషన్ ను వివరిస్తూ తెలుగుదేశంనకు మద్దతు యివ్వవలసినదిగా అభ్యర్థిస్తూ ప్రచారం గావించారు. రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, యువ గౌరీ అమర్నాథ్, బిజెపి మువ్వల వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, జనసేన వీర మహిళ కారంపూడి పద్మిని, కొండ్రు రత్నబాబు, భాగ్యలక్ష్మి, గుమ్మ వెంకటేష్, నరాల తిరుపతి రాయుడు, శ్రీరామ్ రమేష్, నర్రా తిరుపతయ్య, బుర్ల రోశయ్య, గుంటి మల్లికార్జున, కర్పూరపు సుబ్బలక్ష్మి, పఠాన్ ఆయుబ్ ఖాన్, పాకంలో సత్యం, గరికిన చిన్న పెద్ద ఎత్తున నాయకులు



కార్యకర్తలు మహిళలు పాల్గొనటం జరిగింది.

# సంఘ భక్తుల వెంకటరెడ్డి పరామర్శించిన సిపిఐ నాయకులు

వాస్తవ తెలంగాణ కూసుమంచి: సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డిని పరామర్శించిన సిపిఐ నాయకులు కూసుమంచి మండల పరిధిలోని గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ వెంకటరెడ్డిని శనివారం %జూ×% జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి నాయక్, కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహా, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగ చారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, జిల్లా లాలు, జిల్లా సైదులు, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మానాల మోహన్ రెడ్డి కి ఘనంగా సన్మానం



ఆర్మూర్ ఏప్రిల్ 06, వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమితులైన మానాల మోహన్ రెడ్డి ని శనివారం రోజున సిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ మోహన్ రావు , పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి, విశ్రాంత పంచాయతీ జిల్లా అధికారి బొడ్డు దయానంద్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానం మహాశక్తి క్షేత్రాన్ని సందర్శించి, నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని

# అయ్యప్ప స్వాముల సమావేశం



ఎల్బీనగర్: ఏప్రిల్ 6 :వాస్తవ తెలంగాణ న్యూస్ :శబరిమలై యాత్రలో అయ్యప్ప స్వాములకు ఎదురవుతున్న సమస్యలపై చర్చించేందుకు ఈనెల 8వ తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు శబరిమలై యాత్రలో అయ్యప్ప స్వాములకు ఎదురవుతున్న సమస్యలు తెలంగాణ అయ్యప్ప జేఏసీ ప్రతినిధులు అబ్బగౌని బాలకిషన్ గౌడ్, బుచ్చిరెడ్డి, ప్రేమ్ గాంధీ తెలిపారు. బీవీ రమణ గురుస్వామితో కలిసి తెలంగాణ అయ్యప్ప జేఏసీ ప్రతినిధులు శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శబరిమలై యాత్రలో అయ్యప్ప స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలు, అయ్యప్ప స్వామి తత్వాన్ని కించపరుస్తున్న వారిపై చర్యలు, తదితర సమస్యలపై తెలంగాణ అయ్యప్ప జేఏసీ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అయ్యప్ప స్వాములతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాలయ చైర్మన్, కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. సమావేశం అనంతరం భోజన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు రాధాకృష్ణ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి చెందాలంటే మోడీ మళ్లీ ప్రధాని కావాలి

-బిజెపి రాష్ట్ర నాయకురాలు శాంతా రెడ్డి
-కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తమ రెడ్డి
-దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు తథ్యం
-ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌తనయుడు నవీన్ గుప్తా

వాస్తవ తెలంగాణ, గూడూరు :భారతదేశంలో అన్ని రంగాల అభివృద్ధి చెందాలంటే మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు శాంతా రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణం సొసైటీలోని ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు కార్యాలయంలో బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించి పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుండి భారీ బైక్ ర్యాలీని ముఖ్య అతిథిగా పాల్గొన్న శాంతా రెడ్డి పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ భారీ బైక్ ర్యాలీ గూడూరు పట్టణ పురవీధులలో చేపట్టి ఎంపీ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు శాంతా రెడ్డి మాట్లాడుతూ ప్రధాని పరిపాలనను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. భారతదేశంలో ఏ ప్రధాని చేయని సంక్షేమం,అభివృద్ధి పనులు ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించారన్నారు. నియోజక వర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశిం సునీల్ కుమార్ ను, తిరుపతి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు తనయుడు నవీన్ గుప్తా మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి ఫలాలు భవిష్యత్తు యువతకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. భారతదేశంలో



అత్యధిక రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందన్నారు. జరగబోవు ఎన్నికల్లోదేశంలో,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఈ ర్యాలీలో గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు,జిల్లా నాయకులు సంజీవ నాయుడు,వాకాడు మండల పార్టీ అధ్యక్షులు వల్లీ ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు,నియోజక వర్గ కో కన్వీనర్ నరేంద్ర,భార్గవ్, రాష్ట్ర యువమోర్చా నాయుకులు మనోజ్ కుమార్,పార్టీ నాయుకులు మన్నెం శ్రీనివాసులు, యువమోర్చా నాయుకులు అన్నం కిరణ్,వినీష్,దాసరి వెంకటేశ్వర్లు,మధిర సునీల్,కటికాల సురేష్,రావుల శ్రీనయ్య, నాయుకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జెసిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం.



శీలం వెంకటేశ్వర్లు.

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శీలం వెంకటేశ్వర్లు చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో ఈరోజు రెండవ రోజు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి ఇంటింటికి కరపత్రాలు పంచి గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి జెసిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పందిరిపల్లి గ్రామంలో అనేక వార్డుల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేతివృత్తుల పార్టీ పేదల కోసం పుట్టిన పార్టీని మా పార్టీ విధానమే పేదరిక నిర్మూలన సామాజిక న్యాయం పేదరికం లేని సమాజ నిర్మాణం జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం అన్ని కులాలకు చట్ట సభలలో స్థానం కల్పించడం చట్టబద్ధమైన పాలన అందించటం మా విధానము అని చెప్పారు అలాగే గత పాలకులు చేసిన అవినీతికి అరాచకాలు భూ కబ్జాలు దోపిడీలు దౌర్జన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకునేదాకా చట్టసభలలో అలాగే న్యాయస్థానాలలో పోరాడుతామని చెప్పారు గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# నేటి విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలి.






రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ :రామన్నపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన సూచించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవాన్ని స్థానిక జె.పి గార్డెన్స్ లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మారుతున్న నేటి సామాజిక మార్పులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థి దశలోనే వారిలో నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగించాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల పట్ల, అమ్మాయిల పట్ల సమాజంలో చిన్నచూపు, వివక్ష కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీ లలో ఆత్మ గౌరవం, మనోధైర్యం పెంపొందించడానికి అనుకూల పరిస్థితులు నెలకొల్పాలని సూచించారు. ప్రముఖ సాహితీవేత్త, మధురకవి కూరేళ్ళ విఠలాచార్య మాట్లాడుతూఒక వ్యక్తి సర్వతోముకాభివృద్ధి విద్యా అత్యంత కీలకమైన పాత్ర పోసిస్తుందని అన్నారు.. సమాజంలో కీలకమైన మార్పులు తీసుకురావడం ఒక విద్యా వ్యవస్థ ద్వారానే సుసాధ్యం అవుతుందని అన్నారు. చిన్ననాటి నుంచి విద్యార్థుల లో పుస్తక పఠనం అలవర్చాలని ఉపాధ్యాయులను కోరారు. ఎం.పి.పి నాగటి ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్న క్రిష్ణవేణి పాఠశాల ఉపాధ్యాయులను, ఆ విదంగా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యంను కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థుల వివిధ నృత్య ప్రదర్శనలు అందరి విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పలుసం మాధవి, కనతాల సాయి శ్రీ లను యాజమాన్యం ఈ సందర్భంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జెవిఎన్ఎస్ మణి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహా, ఎండి అజీమొద్దీన్, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అయితరాజు శ్రీనివాస్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్ జానకి, ఉమారాణి, లక్ష్మీదేవి, పునందాస్, వినోద, మహాలక్ష్మీ, మానస, విజయలక్ష్మి కరుణ, మమత, లావణ్య,అస్మా, సుమయా, తేజ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయవాది పీఠం ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్, ఏప్రిల్ 6, ఆర్టీఐ నిఘా న్యూస్ ప్రతినిధి:న్యాయవాది పీఠం ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పీఠం ప్రదీప్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయంలో ఉన్న రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో పలువురు న్యాయవాదులు ఆయనను పుష్పగుచ్ఛాలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. పీఠం ప్రదీప్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో న్యాయవాది వీరమల్ల రాంనర్సింహగౌడ్, పలువురు న్యాయవాదులు ఉన్నారు.

# కామ్రేడ్ భూక్య కిషన్ నాయక్ భౌతికని నివాళులర్పించిన సిపిఐ నాయకులు

కూసుమంచి మండల పరిధిలోని లాల్ సింగ్ తండా.గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు కామ్రేడ్ భూక్య కిషన్ నాయక్ అనారోగ్య కారణాలతో మరణించినారు శనివారం %జూ×% జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, వారి భౌతికాయానికి ఘన నివాళులర్పించారు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ వారి మరణం పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్,



కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహా, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ . బానోత్ జగన్ నాయక్ మాలోత్ రామ్మూర్తి నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగ చారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, భూక్య మంగీలాల్ నాయక్ సంఘ భక్తుల దేవేందర్ రెడ్డి భూక్య ప్రసాద్ భూక్య ప్రశాంత్ జిల్లా లాలు, జిల్లా సైదులు, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028